




# మన మహతి న్యూస్

సత్యం... సమగ్రత... సమాజం కోసం...

నిజమైన వార్తలు | నిర్భాక్షు విశ్లేషణ | ప్రజల గొంతుక








ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | శనివారం అక్టోబర్ 24, 2026 | సంపుటి : 01 సంచిక : 250 | పేజీలు 8 వెల-5/-MANAMAHATINEWS.COM


## భారత్, పోలండ్ విస్తృత రక్షణ బంధం..



2లో

భారత్, పోలండ్‌ల మధ్య విస్తృత రక్షణ బంధానికి బాటలు పడ్డాయి. అంతరిక్ష, అణు ఇంధన రంగాల్లోనూ మరింతగా సహకరించుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. దీంతోపాటు వాణిజ్యాన్ని ఇప్పుడున్న దానికి రెట్టింపు చేస్తూ 2030 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేర్చాలని నిశ్చయించాయి. మన దేశంలో 3 రోజుల పర్యటనకు వచ్చిన పోలండ్ ప్రధాని డొనాల్డ్ టుస్క్, ప్రధాని మోదీ మధ్య గురువారం దిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి.

- 2030 కల్లా 6 బిలియన్ డాలర్లకు వాణిజ్యం
- ఇరు దేశాల ప్రధానుల నిర్ణయం
- మోదీ తన మిత్రుడు కావడం గర్వకారణమన్న టుస్క్
- దిల్లీలో ప్రధాని మోదీతో పోలండ్ ప్రధాని డొనాల్డ్ టుస్క్
- “రెండో ప్రపంచ యుద్ధ కాలంలో జామ్‌నగర్, కొల్హాపుర్ రాజ కుటుంబాలు.. పోలండ్‌కు చెందిన వేల మంది పిల్లలు, ప్రజలకు ఆశ్రయమిచ్చాయి.

## అభివృద్ధి ఫలాలు మీకు.. మూల్యం మాకా

## కాలుష్యంపై ఐరోపా సమాఖ్యకు భారత్ చురకలు

భూమిపై చేయాల్సిన కాలుష్యమంతా ఐరోపా, అమెరికా చేసి.. దాని మూల్యం పేద దేశాలను చెల్లించమంటున్నాయని భారత్ దెప్పిపొడిచింది. బెర్లిన్ గ్లోబల్ డైలాగ్‌లో పాల్గొన్న కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి పీయూష్ గోయల్ .. కాలుష్యంపై పశ్చిమ దేశాల ద్వంద్వ వైఖరిని బహిరంగ వేదికపై ఎత్తి చూపారు. ఆ చర్చలో సంధానకర్తగా మిలియా తోపౌజీ కాలుష్యంపై మాట్లాడుతూ వాతావరణ మార్పు తీవ్రమైన విషయం అంటూ ఏదో చెప్పబోయారు.




2లో

## చంద్రబాబుతో మరోసారి పవన్ భేటీ..

# సీట్ల సర్దుబాటుపై చర్చ

### ఏపీ సీఎం చంద్రబాబు తో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మరోసారి భేటీ



పలుచోట్ల ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సీఎం నివాసానికి పవన్ చేరుకుని ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నామినేషన్ల గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో కూటమి సీట్ల సర్దుబాటుపై సుమారు అరగంట పాటు వీరిద్దరూ చర్చించారు. తెదేపా, జనసేన, భాజపాలోని ఆశావహులు తమకు అవకాశం ఉన్న చోట్ల పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీంతో ఆయా చోట్ల ఏకాభిప్రాయం సాధించే అంశంపై చంద్రబాబు, పవన్ చర్చించారు. గురువారం కూడా సీఎంతో పవన్ సమావేశమై సీట్ల సర్దుబాటుపై చర్చించిన విషయం తెలిసిందే.

2లో

## రేకుల షెడ్డులో విద్యార్థుల చదువులు.. స్పందించిన మంత్రి



2లో

## ఏపీకి వర్ష సూచన

బంగాళాఖాతంలో అల్పపీడనం..



2లో

## ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ .. ఎస్ఈసీ ఆదేశాలు



రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్ష స్థానాలకు నామినేషన్ల స్వీకరణ గడువు ఇవాళ సాయంత్రం 5 గంటలకు ముగియనుంది.

ఈక్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం.. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేసేందుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వస్తే వెంటనే వారిని కాంటాక్ట్ చేసి నామినేషన్ వేసేందుకు అవసరమైన రక్షణ కల్పించాలని రిటర్నింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది.

## దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయి:



దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో అంబర్‌పేట బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. “రేవంత్‌రెడ్డి హడావిడి కొన్నిరోజులే.. ఆ తర్వాత కేసీఆర్ సీఎం అవుతారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్, భాజపాయేతర పార్టీలు కీలకమవుతాయి.

2లో

## తెలంగాణ పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం: సీఎం రేవంత్



2లో

హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాల పరస్పర సహకారంతో నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో దక్షిణాది రాష్ట్రాల పోలీస్ ప్రాంతీయ సమన్వయ సమావేశం జరిగింది. తెలంగాణతో పాటు ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ డీజీపీలు హాజరయ్యారు.

మావోయిస్టులను ఎదుర్కొనేందుకు 1980ల్లో గ్రేహౌండ్స్ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

“ మన గ్రేహౌండ్స్ విభాగానికి దేశవ్యాప్తంగా మంచి పేరుంది. గతంలో హైదరాబాద్‌లో బాంబు పేలుళ్లు జరిగాయి. తీవ్రవాద కార్యకలాపాలు అరికట్టేందుకు ఆక్టోపస్ ఏర్పాటు చేశాం. ఇప్పుడు డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ ముఠాలను పట్టుకునేందుకు అనేక ఆపరేషన్లు చేశాం.

# సంపాదకీయం

## ఎల్‌నినోతోనైనా కళ్లు తెరుద్దాం!



ఈ ఏడాది దేశంలో ఖరీఫ్ వర్షపాతం 13శాతం తగ్గిందని అంచనా. తెలుగు రాష్ట్రాలు, ఇంకా కొన్ని చోట్ల ఇది 18-- నుంచి 25శాతం ఉండొచ్చు. ఉత్తర కర్ణాటక వంటి వర్షాభావ, మెట్టప్రాంతాలు ఇంకా ఇబ్బందుల్ని ఎదుర్కోవచ్చు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో వరి ఎండిపోయే అవకాశం ఉంది. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో వల్ల 30 లక్షల టన్నులు తగ్గుతాయని అంటున్నారు. అంటే 1 శాతమే కాబట్టి ఆహారపరంగా భయపడనక్కర్లేదు.

మన దేశంలో సాగునీటి ప్రాజెక్టుల పట్ల శ్రద్ధ వల్ల సుమారు 60 శాతం పంట భూములకు నికర నీటి వసతి అందుబాటులోకొచ్చింది. రెండు పంటలైతే 73 నుంచి 75 శాతం ఉన్నట్లు. కానీ నీరు అందుబాటు, ఎప్పుడో కరవు కాలంలో ప్రవేశపెట్టిన ఎంఎస్‌పీ పద్ధతిని ఇంకా కొనసాగించటం, ఉచిత విద్యుత్ వల్ల.. డిమాండ్ తగ్గుతున్న వరి పండించే ఆనవాయితీ నుంచి ఇంకా మనం బయటపడలేదు. తెలంగాణలో చిన్న నీటి, ఎత్తిపోతల పథకాల బదులు భారీ, అసంబద్ధ ప్రాజెక్టుల్ని కట్టటం తీవ్ర అభ్యంతరకరమైనా.. రుతుపవనాలపై ఆధారపడ్డ దేశంగా నీటి రిజర్వాయర్లు, బ్యారేజీలు అవసరం. ప్రస్తుతం తెలంగాణలో 62 శాతం నికర నీటి వసతి పొలాలకు ఉంది. కానీ ప్రజలు అన్నం తగ్గించి, గుడ్లు, మాంసం, చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు వంటివి ఎక్కువ ఉపయోగిస్తున్నా.. నీటి వనరులున్నాయి గదా అని వరి ఎక్కువగా పండిస్తున్నాం. డిమాండ్ లేని వరి సాగు వద్దన్న వారిని తిట్టిపోస్తున్నాం. దీనివల్ల రాష్ట్రం ఏర్పడినప్పుడు 44 లక్షల టన్నులున్న వరి ఉత్పత్తి.. గత ఏడాది 1 కోటీ 75 లక్షలకి చేరింది. 400శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండేళ్ల క్రితం వరి దిగుబడి 72 లక్షల టన్నులుంటే, ఇప్పుడు 81 లక్షల టన్నులకి పెరిగింది. అంటే 10 శాతం దాకా. ఏపీలో నికర నీటి వసతి ఎక్కువనుకుంటాంగానీ.. రాజస్థాన్‌తో సమానంగా 52 శాతం మాత్రమే. అయితే డిమాండ్ ఉన్న పండ్లు, కూరగాయలు, ఇతర ఉద్యానవన పంటల దిగుబడి తెలంగాణలో తగ్గగా, ఏపీలో భారీగా పెరిగింది. ఏపీలో 1.4 కోట్ల టన్నుల నుంచి 2.8 కోట్ల టన్నులకు, యూపీలో గత పదేళ్లలో 3.3 కోట్ల టన్నుల నుంచి 5.3 కోట్ల టన్నులకు, మహారాష్ట్రలో 1.8 కోట్ల టన్నుల నుంచి 3.3 కోట్ల టన్నులకు ఉద్యాన దిగుబడి పెరిగింది. తెలంగాణలో 83 లక్షల టన్నుల నుంచి 30 లక్షలకు తగ్గింది.

వ్యవసాయంలోని మరో అంశం విద్యుత్తు. భూగర్భ జలాలు ఎండిపోవటం వల్ల తెలంగాణలోని 30 లక్షల బోర్లతో ఉచిత విద్యుత్ వినియోగం పెరగటం తప్ప నీరు రావటం లేదు. దీంతోపాటు, ఇళ్లలోనూ ఫ్యాన్లు, ఏసీల వినియోగం పెరగటంతో.. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గత సంవత్సరం అక్టోబర్‌లో 15,000 మెగావాట్లుండగా, ఈ ఏడాది 20,000 మెగావాట్లకి పెరిగింది. ఇందులో 25 నుంచి 27 శాతం రైతుల ఉచిత విద్యుత్ ఖాతాలోకి పోతోంది. మీటర్లు బిగించకపోవటం వల్ల రైతుల పేరుతో ఇతరులు దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. విద్యుత్‌కు యూనిట్ రూ.15 ఇస్తానన్నా మార్కెట్‌లో దొరకటం లేదని ముఖ్యమంత్రి వాపోతున్నారు. మనం కూడా పౌరులుగా ఇళ్లలో విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించుకోవటం వంటి మార్గాల్లో సహకరించాలి.

సూపర్ ఎల్‌నినో ప్రభావిత ఇంకో అంశం తాగునీరు. హైదరాబాద్‌నే తీసుకుందాం. లండన్, టోక్యో వంటి మహానగరాల కంటే ఎక్కువ నీటి సరఫరా జరుగుతోంది. హైదరాబాద్‌కి రోజుకి 260 కోట్ల లీటర్లు. అంటే, తలసరి 210 లీటర్లు. మన అవసరం 135 లీటర్లు. అయినా మంచినీటికి కటకట. లండన్‌లో 135 లీటర్లు, బెర్లిన్‌లో 110, టోక్యోలో 170, డాలస్‌లో 204 లీటర్లు మాత్రమే తలసరి సరఫరా చేస్తున్నారు. ఈ నగరాలన్నిటిలోనూ 24 గంటలూ తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్‌లో 210 లీటర్లు ఇస్తున్నా, రెండురోజులకోసారి కొద్ది గంటలు వస్తే అదృష్టమనుకునే ప్రాంతాలు చాలా ఉన్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న ప్రాంతంలో కూడా మంచినీటికి కటకట. ఇందుకు కారణం, 'మనం మంచినీరు తెస్తున్నాం, పంపిణీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశాం. సంపన్నులకీ ఉచితంగా మంచినీరు ఇస్తున్నాం'. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉచితంగా తాగునీరు ఎవరిమ్మన్నారు? మన సొంత సొమ్మయితే అలా ఖర్చు చేస్తామా? ఇది కాక 50శాతం మూసీలో కలిసిపోతోంది. మంచినీరు, మురుగునీరు కలసి ప్రవహిస్తున్నాయి. హైదరాబాద్‌కి అదనంగా 50 మిలియన్ గ్యాలన్లు మంచినీరు తెస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ అంతకంటే ముఖ్యం తాగునీటి పంపిణీ వ్యవస్థను బాగుచేసి 24 గంటలూ మంచినీరు అందించటం. పైప్‌లలో తాగునీరు నిరంతరం ప్రవహిస్తుంటే, మురుగునీరు కలిసే అవకాశాలు తక్కువ.

పొరుగున ఉన్న చెన్నైకి హైదరాబాద్‌లా గోదావరి, కృష్ణా వంటి పెద్ద నదుల ద్వారా తాగునీటి అవకాశం లేదు. కొన్నేళ్ల క్రితం రైళ్లలో తాగునీరు తెప్పించుకున్నారు. కానీ నీటి నిల్వ, పంపిణీని సమర్థంగా బాగుచేసుకోవటంతో ఇప్పుడు మండు వేసవిలోనూ మంచినీటి కొరత లేదు. హైదరాబాద్ నగరం కోసం కృష్ణా, గోదావరి నదుల నుంచి రోజూ 260 కోట్ల లీటర్ల నీటిని తోడి తెస్తున్నాం. అయినా నీటి పంపిణీ లోపం వల్ల నీళ్ళ కొరత మనల్ని ఇబ్బంది పెడుతోంది. బెంగళూరు జనాభా హైదరాబాద్ కంటే ఎక్కువ. అయినా ఆ నగరంలో 160 కోట్ల లీటర్ల సరఫరాతో మన కంటే బాగా నీటిని పంపిణీ చేస్తున్నారు. రోజూ 120 కోట్ల లీటర్ల నీటిని చెన్నైలో సరఫరా చేస్తున్నారు. అయినా సంక్షోభం, కొరత లేకుండా నీటిని సరిగ్గా పంపిణీ చెయ్యగలుగుతున్నారు. హైదరాబాద్ నీటి సమస్య ప్రధానంగా పంపిణీ వ్యవస్థ శిథిలమైపోవటం వల్ల ఉత్పన్నమయింది.

ప్రస్తుత వర్షాభావం రీత్యా రైతులు ఆందోళన చెందకుండా రెండో పంటగా అపరాలు, నూనె గింజలకి లేదా క్రాప్ హాలిడేకి నచ్చచెప్పటం, లాభాలొచ్చేలా మార్కెటింగ్ వ్యవస్థలో తగిన ఏర్పాట్లు, భరోసానిచ్చే ప్రత్యామ్నాయాలు చూపుతూ వరి పంట సాగుని తగ్గించటం, ఉద్యానవన, తృణధాన్యాలు వంటి ప్రజారోగ్యానికి మేలుచేసే, డిమాండున్న పంటలకు ప్రోత్సాహకాలు, పెట్టుబడి వ్యయానికి తగిన రుణసదుపాయాలు, ఉచిత విద్యుత్‌కు మీటర్లు బిగించి బాధ్యత కోసం కొద్దిపాటి రుసుము వసూలు చేయటం వ్యవసాయంలో యుద్ధప్రాతిపదికన చేయాల్సిన పనులు. అధిక వర్షపాతాన్ని ఒడిసిపట్టేలా హేతుబద్ధ ప్రాజెక్టుల్ని పెంచాలి. చెరువులు, ఇతర సంప్రదాయ నీటి వసతుల్ని కాపాడుకోవాలి. పప్పు దినుసులు, పామాయిల్, ఇతర వంటనూనెలపై దిగుమతి సుంకం నిలకడగా కొనసాగించి, ఆ డబ్బు రైతులకే అందించి ఏపీ, తెలంగాణల్లో పెరుగుతున్న సాగును ఇంకా ప్రోత్సహించాలి. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధికంగా మలేసియా, ఇండోనేసియా నుంచి 20 నుంచి 30 బిలియన్ డాలర్లను ఖర్చుపెట్టి వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం.

తెలంగాణకు నీటి సరఫరా చేసే కృష్ణాలో ఈ సీజన్‌లో 72 శాతం లోటు, గోదావరిలో 42శాతం లోటు ఏర్పడింది. 460 టీఎంసీల అవసరం ఉండగా, కేవలం 209 టీఎంసీలు ఉన్నాయి. తాగునీరు తొలి ప్రాధాన్యం కాబట్టి ఈ ప్రత్యేక పరిస్థితుల్లో రైతులు కూడా సహకరించాలి. యూరియా బస్తా ఖరీదు రూ.4,600 అయినా రైతులకు ప్రభుత్వం కేవలం రూ.266కి ఇస్తోంది. కాబట్టి, ప్రతిదానికీ ప్రభుత్వాన్ని విమర్శించటం తగదు. హోర్ముజ్ జలసంధి మూతపడినా, ఎల్‌నినో వచ్చినా విద్యుత్, వంటగ్యాస్ వినియోగానికి భారీ ఆర్థికభారం పడకుండా 'పునరుత్పాదక సౌర ఇంధనం, రైతులకు ఆదాయాన్నిచ్చే కంప్రెస్డ్ బయో గ్యాస్ ఇంధన పంటల సాగు' వంటి మార్గాలకు వేగంగా మళ్లాలి. సూపర్ ఎల్‌నినోపై పార్టీలకతీతంగా స్పందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తి రాజ్యాంగ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం. ప్రభుత్వాలు, పార్టీలతోపాటు పౌర సమాజం కూడా ఇందుకు పూర్తిగా కలసిరావాలి. ఇప్పుడు సమస్యను పరిష్కరించుకోవటంతోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఇక ముందు సాగు, తాగు, విద్యుత్ రంగాలలో సమస్యలు లేకుండా, రైతులకు, వినియోగదారులకు, పెట్టుబడులకు, యువత ఉపాధికి దోహదం చేసేలా శాశ్వత, పర్యావరణహిత ఏర్పాట్లకి ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందాం.

## తెలంగాణ పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాల పరస్పర సహకారంతో నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో దక్షిణాది రాష్ట్రాల పోలీస్ ప్రాంతీయ సమన్వయ సమావేశం జరిగింది. తెలంగాణతో పాటు ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ డీజీపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

"సమాజానికి భద్రత, రక్షణ పునాదులు లాంటివి. సమర్థ, నిష్పక్షపాత పోలీసు వ్యవస్థను ప్రజలు కోరుకుంటారు. తెలంగాణ పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. హైదరాబాద్‌ను నాలుగు కమిషనరేట్లుగా విభజించి అత్యుత్తమ సేవలందిస్తున్నాం. నార్కోటిక్స్, సైబర్ నేరాల కట్టడికి కఠిన చర్యలు చేపట్టాం. మన సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఈగల్ ఫోర్స్‌కు కేంద్ర అవార్డులు వచ్చాయి. ఆహార కల్తీ నివారణకు టీజీ సేఫ్, ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు హైడ్రా ఏర్పాటు చేశాం. పోలీస్ సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్ తీసుకొచ్చాం. పోలీసు శాఖపై పెట్టే ఖర్చును పౌరుల భద్రతకు పెట్టుబడిగా భావిస్తున్నాం"అని సీఎం అన్నారు.

తెలంగాణ గ్రేహౌండ్స్‌కు మంచి పేరుంది: డీజీపీ సీవీ ఆనంద్

మావోయిస్టులను ఎదుర్కొనేందుకు 1980ల్లో గ్రేహౌండ్స్ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. " మన గ్రేహౌండ్స్ విభాగానికి దేశవ్యాప్తంగా మంచి పేరుంది. గతంలో హైదరాబాద్‌లో బాంబు పేలుళ్లు జరిగాయి. తీవ్రవాద కార్యకలాపాలు అరికట్టేందుకు ఆక్టోపస్ ఏర్పాటు చేశాం. ఇప్పుడు డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ ముఠాలను పట్టుకునేందుకు అనేక ఆపరేషన్లు చేశాం. డ్రగ్స్ కట్టడికి చేసిన కృషికి కేంద్ర హోంశాఖ అవార్డు ఇచ్చింది. సైబర్ నేరాల కట్టడికి సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. దీనికి కూడా కేంద్రం అవార్డు ఇచ్చింది. ఇటీవల జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ మారింది. 824 మంది నక్సల్స్ లొంగిపోయారు.. 302 ఆయుధాలు అప్పగించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా ప్రకృతి విపత్తుల్లో సమర్థంగా సేవలందించాం. పోలీసులు వాడే యాప్‌లను టీస్పార్క్ పేరుతో అప్‌డేట్ చేశాం. మహిళల భద్రతకు ప్రత్యేక విభాగం పని చేస్తోంది. దీని కోసం టీసేఫ్ యాప్ రూపొందించాం" అని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు

## దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో అంబర్‌పేట బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి హడావిడి కొన్నిరోజులే.. ఆ తర్వాత కేసీఆర్ సీఎం అవుతారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్, భాజపాయేతర పార్టీలు కీలకమవుతాయి. రాహుల్‌గాంధీ ఏం చేసినా లాభం లేదు. మోదీ వల్ల ఏం జరిగిందో చూస్తున్నాం. కాంగ్రెస్ విఫలమైనందునే సీజేపీ పేరుతో యువత పోరాటం చేస్తోంది. తెలంగాణ ప్రయోజనాల కోసం ఒక్క ఎంపీ కూడా పనిచేయడం లేదు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన వర్గాలన్నీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నాయి. రాష్ట్రంలో కరెంట్ లేక రైతులు గోస పెడుతున్నారు. ఎల్‌నినో ఉందని 10 నెలల ముందే నిపుణులు చెప్పారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా మమ్మల్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు యువత సిద్ధంగా ఉన్నారు" అని కేటీఆర్ అన్నారు..

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీకి వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి



అమరావతి: తూర్పు మధ్య- ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. శనివారం నాటికి అదే ప్రాంతంలో వాయుగుండంగా రూపాంతరం చెందనుంది. ఆదివారం తీవ్ర వాయుగుండంగా బలపడి.. ఈ నెల 26 ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉంది. తుపాను ఆ తర్వాత రెండు రోజుల్లో ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మత్స్యకారులు వెంటనే తీరానికి తిరిగి రావాలని కోరింది.

## అభివృద్ధి ఫలాలు మీకు.. మూల్యం మాకా: కాలుష్యంపై ఐరోపా సమాఖ్యకు భారత్ చురకలు

మొదటి పేజీ తరువాయి

భూమిపై చేయాల్సిన కాలుష్యమంతా ఐరోపా, అమెరికా చేసి.. దాని మూల్యం పేద దేశాలను చెల్లించమంటున్నాయని భారత్ దెప్పిపొడిచింది. బెర్లిన్ గ్లోబల్ డైలాగ్‌లో పాల్గొన్న కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ .. కాలుష్యంపై పశ్చిమ దేశాల ద్వంద్వ వైఖరిని బహిరంగ వేదికపై ఎత్తి చూపారు. ఆ చర్చలో సంధానకర్తగా మిలియా తోపాజీ కాలుష్యంపై మాట్లాడుతూ వాతావరణ మార్పు తీవ్రమైన విషయం అంటూ ఏదో చెప్పబోయారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ " ప్రపంచంలో భారత్ జనాభా వాటా 17 శాతంగా ఉన్నప్పటికీ.. మా దేశం నుంచి వస్తోన్న కర్బన ఉద్గారాల శాతం 3 నుంచి 3.5 శాతం మాత్రమే. అదే ఐరోపా జనాభా 3 శాతం ఉంటే.. వారి నుంచి విడుదలైన కర్బన ఉద్గారాలు 17 శాతం వరకు ఉన్నాయి. ఈ రోజుకు భారత్ తలసరి కర్బన ఉద్గారాల శాతం ఐరోపా తలసరిలో 10% వరకు మాత్రమే ఉంటాయి.

కర్బన ఉద్గారాలకు సంబంధించిన నిబంధనలు , స్టీల్ దిగుమతులపై విధిస్తోన్న సుంకాలతో ఐరోపాలో వ్యాపారాలు ఇబ్బందిపడుతున్నాయి. వినియోగదారులకు అదనపు భారంగా మారుతున్నాయి. మీరు నిబంధనలు పెంచుకుంటూ పోతే.. మీ పరిశ్రమలపైనే భారం పడుతుంది. పోర్టులు, రహదారుల వంటి మౌలిక వసతుల నిర్మాణాలు మరింత ఖరీదైనవిగా మారతాయి. మిమ్మల్ని మీరే పోటీలో లేకుండా చేసుకుంటున్నారు. " అని గోయల్ గుర్తు చేశారు.

ప్రమాదంలో పగడపు దిబ్బలు

## భారత్, పోలండ్ విస్తృత రక్షణ బంధం

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: భారత్, పోలండ్‌ల మధ్య విస్తృత రక్షణ బంధానికి బాటలు పడ్డాయి. అంతరిక్ష, అణు ఇంధన రంగాల్లోనూ మరింతగా సహకరించుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. దీంతోపాటు వాణిజ్యాన్ని ఇప్పుడున్న దానికి రెట్టింపు చేస్తూ 2030 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేర్చాలని నిశ్చయించాయి. మన దేశంలో 3 రోజుల పర్యటనకు వచ్చిన పోలండ్ ప్రధాని డొనాల్డ్ టుస్క్, ప్రధాని మోదీ మధ్య గురువారం దిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. అనంతరం రెండు దేశాలు కలిసి నాలుగు అంశాలపై ప్రకటన చేశాయి. ఇందులో వాణిజ్యం రెట్టింపు, రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటుపై చర్చలు, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం ఉన్నాయి.

ఉక్రెయిన్-రష్యా, పశ్చిమాసియాల్లో శాంతి సాధనకు జరిగే ఎటువంటి అర్థవంతమైన ప్రయత్నాలకైనా పూర్తి మద్దతిస్తామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భారత్, పోలండ్‌లు ప్రజాస్వామ్య విలువలను నమ్ముతాయని, చట్టాలను గౌరవిస్తాయని పేర్కొన్నారు. మరోవైపు మోదీపై టుస్క్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన తన స్నేహితుడని చెప్పుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు."పోలండ్‌తో కలిసి రక్షణ, అంతరిక్ష, అణు ఇంధన రంగాల్లో అభివృద్ధి, తయారీకి కృషి చేయాలని నిర్ణయించాం. కీలక ఖనిజాలు, బొగ్గు రంగాల్లోనూ సహకరించుకోవాలని అంగీకరించాం" అని మోదీ పేర్కొన్నారు "రెండో ప్రపంచ యుద్ధ కాలంలో జామ్‌నగర్, కొల్హాపూర్ రాజ కుటుంబాలు.. పోలండ్‌కు చెందిన వేల మంది పిల్లలు, ప్రజలకు ఆశ్రయమిచ్చాయి. 2022లో ఉక్రెయిన్-రష్యా యుద్ధం ప్రారంభమైనప్పుడు అదే తరహాలో భారతీయులను తరలించేందుకు పోలండ్ సహకరించింది" అని మోదీ వివరించారు.తమ డ్రోన్లు ఎంతో ఉపయోగకరమని పోలండ్ ప్రధాని ఓ ఆసక్తికర వ్యాఖ్య చేశారు. అయితే వివరాలను వెల్లడించలేదు.టుస్క్ గౌరవార్థం విందు పోలండ్ ప్రధాని టుస్క్ గౌరవార్థం హైదరాబాద్ హౌస్‌లో గురువారం మధ్యాహ్నం ప్రధాని మోదీ విందు సమావేశం నిర్వహించారు. దీనికి 20 మంది పోలండ్ ప్రతినిధులు, 20 మంది భారత వాణిజ్య, పారిశ్రామిక, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

## రేకుల షెడ్డులో విద్యార్థుల చదువులు.. స్పందించిన మంత్రి లోకేశ

మొదటి పేజీ తరువాయి

అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలంలో సరైన పాఠశాల భవనం లేక రేకుల షెడ్డులో చదువుకుంటున్న చిన్నారుల దీనస్థితిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సదుపాయాలు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఓ యువకుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పాఠశాల భవనాన్ని వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ .. ఎస్ఈసీ ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్ష స్థానాలకు నామినేషన్ల స్వీకరణ గడువు ఇవాళ సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. ఈక్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం.. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేసేందుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వస్తే వెంటనే వారిని కాంటాక్ట్ చేసి నామినేషన్ వేసేందుకు అవసరమైన రక్షణ కల్పించాలని రిటర్నింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎస్పీలు, ఆర్వోలు గడువులోగా నామినేషన్లు వేయించేలా చూడాలని ఆదేశించింది.

# కరువు, ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ

**ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు**

- **కరవు ప్రభావిత మండలాల గుర్తింపు నుంచి నీటి సంరక్షణ వరకు పటిష్ఠ చర్యలు**
- **తాగునీరు, సాగునీటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు..**
- **ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన**
- **అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రజలను చైతన్యపరచాలి**

మన మహతి న్యూస్ ప్రతినిధి.




రైతులకు అండగా ప్రత్యామ్నాయ పంటలు, గ్రామీణ ఉపాధిపై ప్రత్యేక దృష్టి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబర్ 23: ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే కరువును ముందుగానే అంచనా వేసి తాగునీరు, సాగునీటి లభ్యతను కాపాడటంతో పాటు విద్యుత్ సరఫరా, వ్యవసాయం, గ్రామీణ ఉపాధి వంటి కీలక రంగాలకు రానున్న రోజుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖల వారీగా సమగ్రంగా కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తీర్మానించింది.

నియమిత గడువు అక్టోబర్ 31 తేదీ లోగా రాష్ట్రంలోని కరువు మండలాలను ప్రకటించడంతో పాటు, ఎల్ నినో, కరువు పరిస్థితులను చర్చించడానికి అఖిల పక్ష సమావేశం త్వరలో ఏర్పాటు చేయాలని కమిటీ తీర్మానించింది.

రాష్ట్రంలో నెలకొన్న కరువు, ఎల్–నినో పరిస్థితులను అధిగమించేందుకు, తగిన చర్యలను సమీక్షించి ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకు సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సబ్–కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎల్ నినో , కరువు ప్రభావం, నీటి లభ్యత, రైతులకు అందించాల్సిన ఉపశమనం, భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి సబ్–కమిటీ సభ్యులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి. సిఎస్ సంజయ్ జాజుతో పాటు సంబంధిత శాఖల కార్యదర్శులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, కరవు ప్రభావిత మండలాలను శాస్త్రీయంగా గుర్తించి, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. కరువు ప్రభావాన్ని తగ్గించి, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు సమయానికి అందించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కరువు పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించి, అర్హత కలిగిన మండలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే కరువు తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాలతో పాటు, 20 శాతానికి మించి కరువు ప్రభావం ఉన్న మండలాల పరిస్థితులను కూడా పరిశీలించాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించే అంశంపై సిఫార్సులు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. కరువు ప్రభావం వివిధ రంగాలపై ఎలా ఉండబోతోందో ముందుగానే అంచనా వేస్తే, ప్రజలకు అవసరమైన సహాయాన్ని సకాలంలో అందించేందుకు వీలవుతుందని చెప్పారు. అందుకే ప్రతి శాఖ తన పరిధిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. తాగునీరు, సాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు శాఖ సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రజలకు అవసరమైన సేవలు నిరంతరాయంగా అందించేందుకు అన్ని శాఖలు తమ అవసరాలను ముందుగానే అంచనా వేయాలని, అత్యవసర ఖర్చుల కోసం ఆర్థిక శాఖ తగిన విధంగా సహకరించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంపై కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు రానున్న పంటల సీజన్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. కరువు, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమస్యలు తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే వాటిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ముఖ్యమని పేర్కొన్నారు

ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాల్లో ప్రతి వారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి చేపట్టిన చర్యలు, కరువు నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్లు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుత నీటి ఎద్దడి నేపథ్యంలో వరి వేయవద్దని, దీనికి ఇప్పటి నుండే చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు ముందస్తు సమాచారం అందించాలని వ్యవసాయ, నీటిపారుదల శాఖలను ఆదేశించారు. గ్రామస్థాయిలో రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సాగు ప్రణాళికలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకొని, కరువు పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలిచే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, వాస్తవ పరిస్థితులపై రైతులు, సాధారణ ప్రజానీకాన్ని చైతన్య పర్చాలని అన్నారు. మండలాల్లో భూగర్భ జలాల మట్టం, వేసవి తీవ్రత తదితర అంశాలపై గణాంకాలను ప్రతీ వారం నివేదికలను జిల్లాల్లో విడుదల చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, మండల, గ్రామ స్థాయి వరకు ప్రజలకు అవసరమైన సమాచారం చేరేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలు, నీటి సంరక్షణ చర్యలు, వ్యవసాయ సలహాలు, అందుబాటులో ఉండే సహాయ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్–నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రతీ జిల్లా కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ల కు అత్యవసర ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు. ప్రస్తుత ఎల్–నినో, కరువు పరిస్థితులతో రాష్ట్రంలో దాదాపు రూ. 7,000 కోట్లతో కరువు పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు తాగునీరు, రైతులకు అవసరమైన సహాయం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండేలా కార్యాచరణను సిద్ధం చేసి, దాని అమలుపై నిరంతరం దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాల్లో రోజు రోజుకు చెరువుల్లో నీరు గణనీయంగా తగ్గిపోతుందని తద్వారా చేపల మనుగడకు కష్టంగా మారిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో పెద్ద రిజర్వాయర్లలో చేపలను వదిలేందుకు ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. పశువులకు తాగునీటి తొట్టెలను ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ఇప్పటికే ప్రతీ జిల్లా కలెక్టర్ కు అత్యవసర నిధుల కింద ఒక కోటి రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వర్షాపాతం తక్కువగా నమోదు, పంట విస్తీర్ణం 50 శాతం కంటే తక్కువగా ఉండడం తదితర ప్రమాణాలను పరిగణనలో తీసుకొని 358 మండలాలలో కరువు పరిస్థితులు ఉన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించమని తెలిపారు. నియమిత గడువైన, ఈనెల 31 తేదీ లోగా కేంద్ర ప్రభుత్వానికి కరువు మండలాల జాబితా ను సమర్పిస్తామని తెలిపారు. మొత్తం 33 జిల్లాలకు గాను 18 జిల్లాల్లో కనిష్ట వర్షపాతం నమోదుకాగా, 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదయిందని తెలిపారు. 324 మండలాల్లో భూగర్భ జలాల మట్టం ఆందోళనకర స్థాయిలో ఉందని వివరించారు. రాష్ట్రం లోని రిజర్వాయర్లలో మొత్తం 470 టీ.ఎం.సి లకు గాను ప్రస్తుతం 170 టి. ఎం.సి ల జలాలు మాత్రమే ఉన్నాయన్నారు. సింగూరు జలాశయాన్ని తానూ స్వయంగా పరిశీలించామని, ఈ జలాశయంలో నీటి లేమితో ఏర్పడ్డ పరిస్థితులను అధిగమించడానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలను రూపొందించామన్నారు.

## మాగనూర్ పెద్దవాగు ఇసుక దోపిడీని అరికట్టి భూగర్భ జలాలను కాపాడండి





మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

మాగనూర్ పెద్దవాగు నుంచి ఇసుక దోపిడీని అరికట్టి భూగర్భ జలాలను కాపాడాలని, ఆ వాగు నీటిపై ఆధారపడి రెండు పంటలు పండించుకునే రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య డిమాండ్ చేశారు. బీజేపీ బృందంతో కలిసి ఆయన ఈరోజు దాసరి దొడ్డి వద్ద గల పెద్దవాగును పరిశీలించారు. దాసరి దొడ్డికి చెందిన ఒక వ్యక్తి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఇసుకను దోచుకున్నాడని, ఇప్పుడు అదే వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ రాత్రి, పగలు తేడా లేకుండా వందలాది టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నాడని అన్నారు. ఇసుక దోపిడీదారులు జాతీయ రహదారి మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తుంటే మంత్రి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తక్షణమే స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు బంగారు వర్ణంలో దగదగా మెరిసే ఇసుకతో కళకళలాడిన పెద్దవాగు శుక్రవారం. ఇసుక దోపిడీ వల్ల మొరం, మట్టి తేలి, పిచ్చి మొక్కలతో నిండిపోయిందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాగుపై ఆధారపడి 16 గ్రామాల రైతులు హ్యాండ్ బోర్లు, బావుల ద్వారా రెండు పంటలు పండించుకునేవారని, నేడు భూగర్భ జలాలు అడుగంటడంతో ఒక్క పంట కూడా పండించుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా మంత్రి, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక దోపిడీని పూర్తిగా అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కొండయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: బీజేపీ ఓబీసీ అధికార ప్రతినిధి శంకరుల రవికుమార్, కల్లూరి నాగప్ప, మల్లికార్జున్, మున్సిపల్ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, నారాయణ, చిట్యాల లక్ష్మణ్, ప్రతాపరెడ్డి, విద్యాసాగర్, అశోక్ గౌడ్, బ్యాటరీ రాజు, కానాపురం రాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాగనూరు ఎస్సై అశోక్ బాబుకి హృదయపూర్వక వీడ్కోలు సన్మానం




మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం.

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, గత రెండున్నర సంవత్సరాలుగా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజలకు విశేష సేవలందించిన అశోక్ బాబు సార్ కి హృదయపూర్వక వీడ్కోలు. మీరు అందించిన సేవలు, ప్రజల పట్ల చూపిన బాధ్యత, విధి నిర్వహణలో ప్రదర్శించిన అంకితభావం ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి. మీరు ఎక్కడ విధులు నిర్వహించినా ప్రజల అభిమానం, ఆదరణ పొందుతూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ భవిష్యత్తు ఉద్యోగ జీవితం సుఖసంతోషాలతో, విజయాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం.

## బ్రష్టు పట్టించిన రాజకీయల భవిష్యత్తు మార్చే సత్తా ఓటర్ల కి ఉంది - పవిత్రమైన ఓటును అమ్ముకోకండి

- **అమూల్యమైన పవిత్రమైన మొట్టమొదటి ఓటును!**
- **బహుజన్ సమాజ్ పార్టీ చైర్మన్ అభ్యర్థి భ్రమరాంబ ఎన్నికల గుర్తు!**
- **ఏనుగు ఏనుగు గుర్తుపై ఓటు వెయ్యాలని కాంక్షించిన మెహర్ బాబా!**
- **గత మునిసిపాలిటీ లో కొందరు కౌన్సిలర్లు ఆత్మగౌరవలను తాకట్టు పెట్టినట్లు!**
- **ఓటర్లు ఓటును అమ్ముకొని మన మునిసిపాలిటీ ఆత్మ గౌరవాన్ని అమ్ముకోకండి!**
- **ప్రతిపక్ష-ప్రజాపక్ష-దళిత సామాజికవేత!**
- **ఆంధ్రగ వెట్రీ కళగం పార్టీ ఆశయ సాధన కర్త-మెహర్ బాబా వాసం!**

మన మహతి న్యూస్ : తిరువూరు,అక్టోబర్.24

తిరువూరు నగర పంచాయతీలో బ్రష్టు పట్టించిన రాజకీయాల భవిష్యత్తును మార్చే సత్తా 28,వార్డులలో ఉన్న ఓటర్లకు ఉందని ప్రజాపక్ష దళిత సామాజిక వేత ఆంధ్రగ వెట్రి కళగం ఆశయ సాధన కర్త మెహర్ బాబా ఆరోపించారు. మున్సిపాలిటీలో గతములో ఓటర్ల ఓట్లతో గెలిచి ఓటర్ల నమ్మకాన్ని ఓమ్ముచేసి నగర పంచాయతీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఒక పార్టీలో గెలిచి మరో పార్టీకి అమ్ముడుపోయిన కౌన్సిలర్లకు ఓట్లు వేయకుండా నగర పంచాయతీ అభివృద్ధిని కోరుకునే చైర్మన్,కౌన్సిలర్లకు మీ పవిత్రమైన ఓట్లు వేయాలని కోరిన మెహర్ బాబా. అదే విధముగా బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి కొంగర భ్రమరాంబ అదేవిధంగా భ్రమరాంబాకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు ప్రచారాన్ని నిర్వహిస్తున్న ప్రజాపక్ష,దళిత సామాజిక వేత,తమిళనాడు బైకు యాత్ర రథసారథుడు,మెహర్ బాబా, మద్దతు ప్రకటించిన అభ్యర్థి కొంగర భ్రమరాంబ బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల గుర్తు ఏనుగు బ్యాలెట్ లో మొదటి వరుసలో 1.వ నెంబర్ పై ఉన్న ఏనికి గుర్తుపై మీ అమూల్యమైన,పవిత్రమైన ఓటును వేసి అఖండ విజయంతో గెలిపించి నగర పంచాయతీ అభివృద్ధి కొరకు కలిసి పోరాడే విషయములో సహకరించాలని మెహర్ బాబా కోరారు.






## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థుల అవగాహన ర్యాలీ

**నాగారంలో సెర్నిటీ మోడల్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన కీసర సీఐ, ఎస్ఐ**

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర అక్టోబర్ 23



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నాగారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 23న నాగారంలోని సెర్నిటీ మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కీసర సీఐ, నాగారం ఎస్ఐ నాయకత్వంలో పాఠశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నాగారం ప్రధాన కూడళ్ల మీదుగా సాగింది.

ఈ సందర్భంగా కీసర సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతతో మెలగాలని పిలుపునిచ్చారు.

ర్యాలీలో విద్యార్థులు “పోలీస్ అమరవీరులకు జోహార్” అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కీసర సీఐ, నాగారం ఎస్ఐ, సెర్నిటీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టాలి.

**పి ఆర్ టి యు టి ఎస్. కృష్ణ మండల శాఖ**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట



జిల్లా కృష్ణ మండలం రాష్ట్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు మంజూరు చేసిన విద్యావాలంటీర్లలో కృష్ణ మండలంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నియామకం చేయాలని. పి ఆర్ టి యు టి ఎస్. కృష్ణ మండల శాఖ పక్షాన మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ కి ప్రాతినిథ్యం చేయనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పకుండా పరిగణనలోకి తీసుకొని జిల్లా విద్యాశాఖ అధికారి కి పంపిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పి ఆర్ టీ యూ టీ ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి,కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్ మరియు కార్యవర్గ సభ్యులు కుర్మన్న, రమేష్,శ్రీనివాస్,తిమ్మప్ప,ఖలీముద్దీన్ తదితరులు

# మహేశ్వరంలో రూ.60 కోట్ల భారీ భూ కుంభకోణం

**•పేరేడు 1 నుంచి 6 వరకు భూములపై విచారణకు డిమాండ్**

**•గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు గా ఉన్నవారే కబ్జా చేశారు**

మహేశ్వరం మండల కేంద్రంలోని పేరేడు 1 నుంచి 6 వరకు ఉన్న గ్రామకంఠం భూముల వివరాలు, లేఅవుట్ అనుమతులు, భూముల విస్తీర్ణంపై సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకిశ్వర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ భూముల మార్కెట్ విలువ సుమారు రూ.60 కోట్ల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేరేడు భూముల వివరాలివే

కాకిశ్వర్ ముదిరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. పేరేడు 1లో 2.11 గుంటలు, పేరేడు 2లో 1.35 గుంటలు, పేరేడు 3లో 0.11 గుంటలు, పేరేడు 4లో 0.35 గుంటలు, పేరేడు 5లో 0.27 గుంటలు, పేరేడు 6లో 0.06 గుంటల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయన తెలిపిన ఈ వివరాల ప్రకారం మొత్తం భూమి 9.05 గుంటలు కలదు.

## లేఅవుట్ అనుమతులపై సందేహాలు



పేరేడు 1, 2 ప్రాంతాల్లో సుమారు 72 ప్లాట్లతో లేఅవుట్ ఏర్పాటు చేసి విక్రయాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని కాకిశ్వర్ తెలిపారు. ఈ లేఅవుట్‌కు సంబంధించి సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా? భూమి విస్తీర్ణం ఎంత, ఇప్పటివరకు హ లేఆవుట్ లో ఎన్ని విక్రయాలు జరిగాయి? అనే అంశాలపై విచారణ చేపట్టాలని కోరారు. గ్రామకంఠం భూములుగా పేర్కొంటున్న స్థలాల వాస్తవ పరిస్థితిని సర్వే చేసి, రికార్డులతో సరిపోల్చాలని అన్నారు.

## ఆర్టీఐ ద్వారా వివరాల సేకరణ

లే అవుట్ భూములకు సంబంధించిన ఇంకా కొన్ని డాకుమెంట్స్ కోసం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినట్లు కాకిశ్వర్ వెల్లడించారు. ఈ నెల 18న స్థానిక సర్పంచ్ మునగపాటి నవీన్ కూడా ఇదే అంశంపై దరఖాస్తు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పత్రాలు, అనుమతులు, భూముల వర్గీకరణ వివరాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

పేరేడు 1, 2లోని భూముల్లో కొంత భాగాన్ని బస్టాండ్‌కు, మరికొంత భాగాన్ని శివాలయానికి కేటాయించాలనే అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కాకిశ్వర్ తెలిపారు. పేరేడు 3 నుంచి 6 వరకు ఉన్న భూముల వివరాలను కూడా పరిశీలించాలని కోరారు. గతంలో ప్రజాప్రతినిధులుగా పనిచేసిన కొందరు పేరేడు 1 నుండి 6వరకు ఉన్న 9.05 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి లే అవుట్ గా మార్చి ప్లాట్లు అమ్మకాలు, కొనుగోలు చేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ అంశాలపై రిజిస్ట్రేషన్ పత్రాలు, లేఅవుట్ అనుమతులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. ప్రభుత్వ భూముల విషయం పై వాస్తవాలను ప్రజలకు వివరిస్తే తనపై కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాకిశ్వర్ పేర్కొన్నారు. తాను గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, తనపై వచ్చిన ఆరోపణలైనా, తాను చేస్తున్న ఆరోపణలైనా ఆధారాలతోనే తేలాలని అన్నారు. పేరేడు 1 నుంచి 6 వరకు ఉన్న భూములపై సమగ్ర విచారణ జరిపి, ఎలాంటి అక్రమ లావాదేవీలు జరగకుండా చూడాలని తహశీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ అధికారులను కోరారు. త్వరలోనే తన వద్ద ఉన్న ఆధారాలతో జిల్లా కలెక్టర్, సంబంధిత రెవెన్యూ ఉన్నతాధికారులను కలిసి ఈ అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్తానని కాకిశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ల లాజార్, గద్దగూటి జంగయ్య ముదిరాజ్, కాకి మల్లేష్ ముదిరాజ్, అల్లే

# ప్రభుత్వ వైద్య కళాశాలలో పారదర్శకంగా నియామక





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, అభ్యర్థుల ప్రతిభ, మెరిట్, అర్హతల ఆధారంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో దంత వైద్య విభాగంలో అధ్యాపకుల కొరకు నిర్వహించిన నియామక ప్రక్రియకు కళాశాల ప్రిన్సిపల్ దేవాజి, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నియామక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక కోసం రాత పరీక్ష, పి.జి. మార్కులు, ఇంటర్వ్యూలో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకొని, అభ్యర్థుల విద్యార్హతలు, ప్రతిభ, అనుభవం తదితర అంశాలను పరిశీలించి మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంటర్వ్యూలో అభ్యర్థులు సాధించిన మార్కులతో పాటు, పి.జి. మార్కులకు నిర్దేశించిన వెయిటేజీని పరిగణనలోకి తీసుకొని తుది మెరిట్‌ను నిర్ణయించడం జరిగిందని, ఈ ప్రక్రియలో అభిషేక్ అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, ఎంపిక చేసేందుకు కమిటీ నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థి త్వరలో విధులలో చేరేలా నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కళాశాల మైదానం అభివృద్ధి, క్రీడా వసతుల కల్పన, త్రాగునీటి సదుపాయం, ఇంటర్నెట్ సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెడుదారిలో పయనిస్తున్న యువత భవిష్యత్తుపై ఆందోళన

**•చెడు అలవాట్లకు బాని సవుతూ లక్ష్యాలకు దూరం యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది: సైదయ్య**

నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు.సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం.అయితే కొంతమంది యువకులు చెడు అలవాట్లకు బానిసలవుతూ తమ విలువైన జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టుకోవడం ఆందోళన కలిగిస్తోంది. మద్యం మత్తు పదార్థాలు చెడు స్నేహాలు సామాజిక మాధ్యమాల వినియోగంలో నియంత్రణ లేకపోవడం వంటి అంశాలు యువత భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి.

## చెడు అలవాట్లతో జీవితాలు చిన్నాభిన్నం

చదువుపై ఆసక్తి తగ్గడం ఉద్యోగ అవకాశాలను కోల్పోవడం కుటుంబ సభ్యులతో విభేదాలు ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు కొంతమంది యువతను వెనక్కి నెడుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుంటే మరికొందరు యువకులు తాత్కాలిక ఆనందాల కోసం తమ లక్ష్యాలకు దూరమవుతున్నారు.సరైన సమయంలో మార్గదర్శనం అందకపోవడం కూడా



సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

## చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

స్నేహం జీవితంలో ముఖ్యమైనదే. అయితే స్నేహితుల ప్రభావంతో చెడు అలవాట్లకు లోనుకావడం ప్రమాదకరం.యువత తమ లక్ష్యాలను గుర్తించి చదువు ఉపాధి క్రీడలు సామాజిక సేవ వంటి మంచి కార్యక్రమాలకు సమయాన్ని కేటాయించాలి.తప్పు దారిలో వెళు తున్నామని గుర్తించినప్పుడు వెనక్కి తగ్గి, మంచి మార్గంలో ముందుకు సాగేందుకు ప్రయత్నించాలి.

## తల్లిదండ్రులు సమాజం బాధ్యత తీసుకోవాలి

యువతను నిందించడం మాత్రమే సమస్యకు పరిష్కారం కాదు.వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకొని అవసరమైన మార్గదర్శనం అందించాలి. పాఠశాలలు కళాశాలలు, యువజన సంఘాలు ప్రజాప్రతినిధులు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవడం వంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించాలి.

## యువత మారితేనే దేశం మారుతుంది

యువతలో అపారమైన శక్తి, ప్రతిభ పట్టుదల ఉన్నాయి. వాటిని సరైన దిశలో వినియోగిస్తే కుటుంబానికి సమాజానికి దేశానికి ఎంతో మేలు చేయవచ్చు. చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి పనిచేస్తే విజయాన్ని సాధించవచ్చు. ప్రతి యువకుడు తన భవిష్యత్తును తానే నిర్మించుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగాలి.

## సైదయ్య పిలుపు:

నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ మంచి లక్ష్యాలను సాధించి కుటుంబానికిం గర్వకారణంగా నిలవాలి. యువతను సరైన మార్గంలో నడిపించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి

# జవహర్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర మండలం వంగవీడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో రూ.630.30 కోట్లతో నిర్మితమవుతున్న జవహర్ ఎత్తిపోతల పథకం పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తయితే మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం మెరుగుపడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.రైతుల కష్టాలను గుర్తించి, వ్యవసాయానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో భట్టి విక్రమార్క గారు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రైతాంగానికి అండగా నిలుస్తాయని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సమస్యలు తగ్గి, వ్యవసాయ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పులిబండ్ల చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం శెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్, కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తన్నీరు రామకృష్ణ, లక్ష్మారెడ్డి, ఎక్కిటాల కృష్ణారావు, ఓబుల్ లక్ష్మారెడ్డి, బండి వెంకటేశ్వర్లు, గూడెల్లి వెంకటేశ్వర్లు, దర్శి కిరణ్, సక్రు, బొగ్గుల శ్రీనివాస్

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల సమత రైస్ మిల్ ను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైస్ మిల్లుకు





కేటాయించిన వరి ధాన్యం లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, సి.ఎం.ఆర్. ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మండలంలోని మద్దికల్ గ్రామాన్ని భీమారం మండల ఉప తహసిల్దార్ అంజమ్మ తో కలిసి సందర్శించి గ్రామంలో చేపట్టే రీ సర్వే ప్రక్రియను ఉదయం సమయంలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టిక, భూభారతి దరఖాస్తుల పరిశీలన, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ అంశాలను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. భూభారతి దరఖాస్తులను రికార్డులతో సరిచూసి నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలోని స్టోర్ గది, వంటగదిని తనిఖీ చేసి, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. దసరా సెలవుల అనంతరం పాఠశాల పునః ప్రారంభమైనందున పాఠశాలను శుభ్రపరచాలని, విద్యార్థినులకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, ఇతర వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ విమానాశ్రయానికి మాజీ ప్రధాని పీవీ పేరు పెట్టాలి





**-సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు**

చారిత్రాత్మకమైన వరంగల్ లో త్వరలో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయానికి భారత మాజీ ప్రధాని,భారతరత్న పీవీ నరసింహారావు పేరు పెట్టాలని సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు చొరవ తీసుకొవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈ మేరకు కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని రెండవ పెద్ద నగరం అయిన వరంగల్ పూర్వకాలంలో కాకతీయుల రాష్ట్ర రాజధానిగా పేరు ప్రతిష్టలు పొందినదని అన్నారు.ప్రపంచంలో గొప్ప విద్యావిత్తగా విశ్వవిజ్ఞానిగా బాహుబషా కోవిదుడు ఆర్థిక సంస్కరణలు, భూసంస్కరణ ల రూపశిల్పిగా ప్రపంచ స్థాయిలో పేరు ప్రతిష్టలు పొందిన పీవీ నరసింహారావు యొక్క పేరును ప్రపంచ స్థాయి హంగులతో సౌకర్యాలతో ప్రపంచ స్థాయి పర్యటకులను ఆకర్షించే విధంగా రూపుదిద్దుకుంటున్న వరంగల్ లోని మామునూరులో నిర్మిస్తున్న విమానాశ్రయానికి పీవీ నరసింహారావు పేరు పెట్టవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ ప్రాంతానికి దేశానికి పీవీ నరసింహారావు చేసిన సేవలకు నిదర్శనంగా వరంగల్ లో నిర్మించే విమానాశ్రయంలో పీవీ పేరు పెట్టడం సమంజసంగా ఉంటుందని ఆయనకు తగిన గౌరవాన్ని ప్రాధాన్యతను ఇచ్చిన వారం అవుతామని అన్నారు. అలాగే విమానాశ్రయం ఆవరణలో పివి విగ్రహాన్ని ప్రతిష్టించి పీవీ యొక్క జీవిత చరిత్రను తాను రాసిన పుస్తకాలను. పరిశోధనలను ఒక లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ ప్రధాని పీవీ

# ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలి

**•వ్యవసాయ కూలీలకు రోజుకు రూ.800 వేతనం ఇవ్వాలి: బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్**

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం అమలుపై నిర్లక్ష్యం వహిస్తోందని భారతీయ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులతో వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు కేటాయించి గ్రామీణ కూలీలను ఆదుకోవాలని ఆయన కోరారు.గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధి కోల్పోయి తిండి, బట్టలకు ఇబ్బందులు



పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని దినాలను పెంచి, కూలీలకు నిరంతరం పని కల్పించాలని డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు అడుగంటడం, బావుల్లో నీరు లేకపోవడం, పంటలు చేతికి రాకపోవడంతో రైతులు, వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పశువులకు పశుగ్రాసం కూడా దొరకని పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కూలీలకు పని కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.800 వేతనం చెల్లించాలని, ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కర్రె లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు మునియాల బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సాంబయ్య, బిల్కురి తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కంద పెద్ద నర్సింహ

మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని టీ ఎంఆర్పిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహ మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా దసరా పండుగ ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని కంద పెద్ద నర్సింహ ఆకాంక్షించారు.పండుగలు సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడివెల్లి మాజీ సర్పంచ్ మస్కు బాబు, కొలన్ గూడ మాజీ సర్పంచ్ గణేష్, రావిచెట్టి శ్రీనివాస్, వంక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**•ఉద్యోగులకు భద్రత కల్పించాలి: ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి**





తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర కోశాధికారి నరేష్ డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 78 ఉద్యోగ విభాగాల్లో పనిచేస్తున్న 17 వేల మందికి పైగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గత 11 రోజులుగా కలెక్టరేట్‌ల ఎదుట నిరసన ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, దీర్ఘకాలంగా ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఉద్యోగుల సేవలను గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు ఇవే..జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను ఎలాంటి షరతులు, పరీక్షలు లేకుండా క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఒప్పంద ఉద్యోగులకు వర్తించే నిబంధనల ప్రకారం సేవా ప్రయోజనాలు కల్పించాలని, బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించడంతోపాటు, ప్రతి నెలా ఐదో తేదీలోపు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగులకు ఏటా ఐదు శాతం వేతన పెంపు, ఎనిమిది శాతం విధేయత ప్రోత్సాహకాన్ని కల్పించాలని, 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగ విభాగాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, అర్హులైన ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులతోపాటు వర్తించే ఇతర సెలవుల ప్రయోజనాలు కల్పించాలని కోరారు. పదవీ విరమణ సమయంలో లేదా అనుకోని పరిస్థితుల్లో ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలని, నిబంధనల ప్రకారం పింఛను, ముగింపు ప్రయోజనాలు తదితర సౌకర్యాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

**25 ఏళ్ల సేవలకు గుర్తింపు ఇవ్వాలి**

దాదాపు 25 ఏళ్లుగా ప్రజలకు నిరంతర వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, వారితో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం చూపాలని నాయకులు కోరారు. ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగులకు కల్పిస్తున్న సేవా ప్రయోజనాలను పరిశీలించి, తెలంగాణలోనూ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ధర్నాలో 300 మందికి పైగా పాల్గొనడం

ఈ నిరసన కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల రాజేంద్రప్రసాద్, డాక్టర్ అభినందన్‌రెడ్డి, విజయచంద్రమౌళి, సంతోష్, డాక్టర్ మల్లేశం, డాక్టర్ సంయుక్త, డాక్టర్ రేణుక, డాక్టర్ కవిత, నర్సింగ్ సిబ్బంది, ఆయాలు సరిత, ప్రమీల, సహాయక నర్సులు, మంత్రసానులు జ్యోతి, లావణ్య, సరిత, సంధ్య తదితర నాయకులు పాల్గొన్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సహాయక నర్సులు, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు సహా సుమారు 300 మందికి పైగా ఉద్యోగులు ధర్నాలో పాల్గొని తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# ఎల్‌నినో ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**•సల్పురం గ్రామపంచాయతీ ప్రజలకు కాంగ్రెస్ నాయకుడు వీరమల్ల రవిగౌడ్ సూచన**



ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సల్పురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరమల్ల రవిగౌడ్ సూచించారు. వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా వీరమల్ల రవిగౌడ్ మాట్లాడుతూ రైతులు పంటల సాగు విషయంలో వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.వర్షపాతం ఉష్ణోగ్రతల్లో మార్పులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు సలహాలను పాటిస్తూ పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతంలో మార్పులు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాలని సూచించారు.పంటల ఎంపిక విత్తనాల వినియోగం సాగు విధానాల విషయంలో స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.గ్రామ ప్రజలు వాతావరణ మార్పులపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వీరమల్ల రవిగౌడ్ కోరారు.రైతులు అనవసర ఆందోళనలకు గురికాకుండా శాస్త్రీయ పద్ధతులు మరియు నిపుణుల సలహాల ఆధారంగా వ్యవసాయ పనులు చేపట్టాలని సూచించారు.

రైతుల సంక్షేమం పంటల రక్షణకు ముందస్తు అవగాహన ఎంతో ముఖ్యమని పేర్కొంటూ సల్పురం గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు ప్రజలు వాతావరణ పరిస్థితులను బట్టి తగిన జాగ్రత్తలు పాటించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరమల్ల రవిగౌడ్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో రీ-సర్వే పకడ్బందీగా నిర్వహించాలి,శిక్షణ కార్యక్రమంలో ఏసీ అనిల్ కుమార్





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు, జిల్లాలో భూ రికార్డుల ఖచ్చితత్వాన్ని పెంపొందించడం, భూముల సరిహద్దులను నిర్ధారించడం, రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రీసర్వే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ , మరియు జిల్లా సర్వే అధికారి శ్రీనివాస్ శిక్షకులుగా వ్యవహరించి, పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి రీ-సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ అందించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే నిర్వహణ విధానం, క్షేత్రస్థాయిలో భూముల పరిశీలన, భూముల సరిహద్దుల గుర్తింపు, ల్యాండ్ పార్సెల్ మాడ్యూల్స్ తయారీ, సర్వే వివరాల సేకరణ, సంబంధిత రెవెన్యూ రికార్డులతో వివరాల సరిపోలిక, ఆన్‌లైన్‌లో డేటా నమోదు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

అదేవిధంగా రీ-సర్వే ప్రక్రియలో రెవెన్యూ మరియు సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేయడం, భూ వివరాల్లో ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించడం, రైతులకు సంబంధించిన భూ వివరాలను జాగ్రత్తగా పరిశీలించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

ప్రతి మండలంలో ఏర్పాటు చేసిన రీ-సర్వే బృందాలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమన్వయంతో పనిచేస్తూ, రీ-సర్వే పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. రీ-సర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సకాలంలో పరిష్కరించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో రీ-సర్వే పనులను సమర్థవంతంగా అమలు చేసి, భూ రికార్డుల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంతో పాటు రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించడమే ముఖ్య లక్ష్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, అలాగే ప్రతి మండలానికి ఏర్పాటు చేసిన రీ-సర్వే బృందాల సభ్యులు పాల్గొన్నారు.

జనసముద్రం జిల్లా రిపోర్టర్
మెంగు సతీష్

# చిన్నారి లక్కీకి శుభాకాంక్షలు తెలిపిన సతీష్ కుమార్

**లక్కీ భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలి: ప్రముఖుల ఆకాంక్ష**





తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ చిన్న కుమార్తె హింగే లక్కీ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నివాసంలో చిన్నారి లక్కీని శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఫర్టిలైజర్ అండ్ సీడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఏసీపీ శ్రీనివాస్ జి., తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు తదితరులు లక్కీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారి లక్కీ జీవితంలో మరెన్నో పుట్టినరోజులను ఆనందంగా జరుపుకోవాలని, చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రముఖులు ఆకాంక్షించారు.

# దేవత్ పల్లి వాసి వైద్యానికి రూ.2.50 లక్షల సీఎం సహాయనిధి

**బాధితుడికి అండగా నిలిచిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా లభించింది.నాంపల్లి మండలం దేవతపల్లి గ్రామానికి చెందిన కొత్తగొల్ల వెంకటయ్య తండ్రి నర్సింహా ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్నారు.మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు చొరవ తీసుకున్నారు.వెంకటయ్యకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ఎల్ఓసీ మంజూరయ్యేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు కృషి చేశారు.ఈ ఆర్థిక సహాయం ద్వారా బాధితుడికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తోడ్పాటు లభించనుంది. అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో వైద్య ఖర్చుల భారం కుటుంబంపై పడకుండా ప్రభుత్వ సహాయనిధి ద్వారా అండ లభించడం బాధిత కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చే విషయం.

ప్రజల ఆరోగ్యం సంక్షేమం పట్ల ప్రజాప్రతినిధులు చూపుతున్న చొరవకు ఈ ఘటన ఒక ఉదాహరణగా నిలుస్తోంది.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వెంకటయ్య త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని దేవత్ పల్లి గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.14677/CMRF-LOC/2026, Dated:23-10-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI RAJ GOPAL REDDY KOMATIREDDY, MLA - MUNUGODE, dt.22-10-2026

The Hon'ble Chief Minister desires that the treatment of Kothagoli Venkataiah, S/O NARSIMHA, DEVATHPALLI, NALGONDA be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs. 2,50,000/- (Rupees Two Lakh Fifty Thousand Only) to undergo CRESCENTRIC GLOMERUNEPHRITIS HEMOTHORAX DECORTICATION

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI RAJ GOPAL REDDY KOMATIREDDY,
MLA - MUNUGODE
Copy to:
Kothagoli Venkataiah
S/O NARSIMHA
DEVATHPALLI, NALGONDA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే బాలు నాయక్ విజ్ఞప్తి

**•డిండి ఆయకట్టు పంటలను కాపాడేందుకు కల్వకుర్తి నీటిని తక్షణమే విడుదల చేయాలి**

**•పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యే**



తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎల్‌నినో ప్రభావంతో డిండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్‌కు వెంటనే నీటిని విడుదల చేసి, పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

లిఎండుతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు

వర్షాభావ పరిస్థితుల కారణంగా డిండి ప్రాజెక్టు పరిధిలో నీటి కొరత తీవ్రంగా ఉందని, దీంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే పంటలపై వర్షాభావ ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఆలస్యం జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు

అధికారులకు ఆదేశాలు జారీ చేయాలి

రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించి పంట నష్టాన్ని నివారించేందుకు అత్యవసర ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకుని, డిండి ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు

# జవహర్ నగర్ డంపింగ్ యార్డు తొలగింపునకు మద్దతుగా నిలుస్తాం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**• -డంపింగ్ యార్డు ఎత్తివేతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని జేఏసీ వినతి.హైదరాబాద్ పరిసరాల్లో 6 నుంచి 10 డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్**



జవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డు తొలగింపు కోసం జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత జేఏసీ పోరాట కమిటీ నాయకులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం, అక్టోబర్ 23న ఎమ్మెల్యేను కలిసిన జేఏసీ ప్రతినిధులు.. డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి చట్టసభల్లో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీల సహకారం అందించాలని కోరారు.

ఈ సందర్భంగా జేఏసీ పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి మాట్లాడుతూ.. గతంలో ఆటోనగర్ డంపింగ్ యార్డు సమస్యపై పోరాటం చేసిన నేతగా సుధీర్ రెడ్డికి గుర్తింపు ఉందని తెలిపారు. ప్రస్తుతం మన్సూరాబాద్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన సమస్యపై కూడా ఆయన 20 కాలనీల్లో పర్యటించి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డు కారణంగా భూగర్భ జలాలు, గాలి, నీరు కలుషితమై మహిళలు, పిల్లలు, వృద్ధుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని షేక్ షావలి ఆవేదన వ్యక్తం చేశారు. అఖిలపక్షంలో భాగంగా సుధీర్ రెడ్డి సైతం ఈ సమస్య తీవ్రతను గుర్తించి ప్రస్తావించారని తెలిపారు. డంపింగ్ యార్డు తొలగింపునకు నిర్దిష్ట గడువు ప్రకటించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని కోరినట్లు వెల్లడించారు.

దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. జవహర్ నగర్ డంపింగ్ యార్డు తొలగింపు పోరాటానికి మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడి చెత్తను అక్కడే నిర్వహించే విధంగా 6 నుంచి 10 డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్లు సీపీఎం శివన్నారాయణ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ వి. ప్రవీణ్, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీకి చెందిన మహ్మద్ పాషామియా, టీవీఆర్ఎస్ మోనార్ దుర్గాప్రసాద్,చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, పీఓడబ్ల్యూ (విముక్తి) గడిపే సునీత, జర్నలిస్ట్ కొన్నె వేణు, టీయూసీఐ జి.లింగం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో విజయమే లక్ష్యం:

**-కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి**
**-ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలి**
**-ఈ నెల 25 నుంచి అభ్యర్థులతో కలిసి గ్రామాల్లో పర్యటిస్తా**
**-బుచ్చిరెడ్డిపాళెంలో కూటమి నాయకులతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు సమావేశం**




స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో ముమ్మరం చేసి, ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. బుచ్చిరెడ్డిపాళెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గారు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార నిర్వహణ, అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులకు పలు సూచనలు చేశారు.

### శివరామ్ విజయానికి సమష్టిగా పనిచేయాలి

బుచ్చిరెడ్డిపాళెం జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున ఏటూరి శివ రామకృష్ణా రెడ్డిని అభ్యర్థిగా నిలిపినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడైన శివరామ్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం అభివృద్ధి చెందాలంటే శివరామ్‌ను జడ్పీటీసీ సభ్యునిగా గెలిపించడం అవసరమన్నారు. మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలన్నింటిలో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టి కృషి చేయాలని ఆదేశించారు.

### 'చెప్పాం.. చేస్తున్నాం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'చెప్పాం.. చేస్తున్నాం' కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. ఇంటింటికీ వెళ్లి గత రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రచారం కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ చేరేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

### 25వ తేదీ నుంచి గ్రామాల్లో పర్యటిస్తా..

ఈ నెల 25వ తేదీ నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో కలిసి తాను కూడా గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వెల్లడించారు. ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తానని తెలిపారు. అప్పటివరకు నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారాన్ని వేగవంతం చేసి, ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు.

### గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి

గ్రామాల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. ఊరూరా సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ పనితీరును వారి దృష్టికి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు.

### పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు

పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తల సేవలను గుర్తిస్తామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు భరోసా ఇచ్చారు. విభేదాలకు తావివ్వకుండా కూటమి అభ్యర్థుల విజయమే ప్రధాన లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో నాయకులు సమన్వయంతో వ్యవహరిస్తూ, ప్రచార బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# పసి ప్రాణాలతో చెలగాటం

**●దాదాపు పది రోజులుగా వ్యాక్సిన్ల ఇవ్వక చిన్నారుల ఆరోగ్యంపై నీలినీడలు**
**●నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధర్నాతో స్తంభించిన వైద్య సేవలు**
**●గూగుల్‌లో, ప్రభుత్వ వెబ్‌సైట్లలో తప్పులతడకగా అధికారుల ఫోన్ నంబర్లు**
**●వైద్య ఆరోగ్య శాఖకు మంత్రి ఉన్నా.. క్షేత్రస్థాయిలో పాలన సున్నా**






పసిపిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారా.? చిన్నారులకు సకాలంలో అందాల్సిన టీకాల విషయంలో ఇంత నిర్లక్ష్యమా.? దాదాపు పది రోజులుగా వ్యాక్సిన్లు అందుబాటులో లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారనే ఆరోపణలు వికారాబాద్ జిల్లాలో వైద్యశాఖ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒకవైపు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధర్నాతో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తుండగా, మరోవైపు చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆరోగ్యశాఖ మంత్రి, కమిషనర్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన శాఖలోనే ఇలాంటి దుస్థితి నెలకొంటే సామాన్యులు ఎవరిని ఆశ్రయించాలి.?

### వ్యాక్సిన్లు ఎక్కడ.? బాధ్యత ఎవరిది.?

చిన్నారులకు వయస్సు, టీకా షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లు అందించడం ప్రజారోగ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన బాధ్యత. టీకాలు అందుబాటులో లేకపోవడం లేదా సేవలకు అంతరాయం ఏర్పడటంతో తల్లిదండ్రులు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడడానికి బాధ్యులెవరు.? దాదాపు పది రోజులుగా వ్యాక్సిన్ల లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదన్న ఆరోపణలపై ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా వైద్యశాఖ అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. సిబ్బందితో సమస్య ఉంటే కారణాలేమిటి.? ఇతర సిబ్బందిని ఎందుకు సమకూర్చలేకపోయారు.? ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదు.? ఈ ప్రశ్నలకు ఆరోగ్యశాఖ కమిషనర్ సమాధానాలు చెప్పాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు.
టీకాల షెడ్యూల్‌పై తల్లిదండ్రులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. టీకా అందుబాటులో లేకపోతే తదుపరి మోతాదు ఎప్పుడు వేయించుకోవాలి, ఎక్కడ అందుబాటులో ఉంది అనే వివరాలను వైద్య సిబ్బంది తెలియజేయాలి. కానీ అలాంటి కనీస సమాచారం లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన నెలకొన్నది. ఆలస్యమైన టీకాను ఎప్పుడు వేయించుకోవాలో వైద్యుల సలహా తీసుకోవాలి. చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో కొంచెం కూడా నిర్లక్ష్యానికి తావుండకూడదు. కానీ వికారాబాద్ జిల్లాలో తీవ్ర నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఉద్యోగుల ధర్నా.. ప్రజలకు తప్పని తిప్పలు

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధర్నా కారణంగా వైద్య సేవలు స్తంభించాయన్న విమర్శలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతే. అదే సమయంలో అత్యవసర వైద్య సేవలు, చిన్నారుల టీకాలు, గర్భిణులకు అందాల్సిన సేవలు నిలిచిపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉన్నత అధికారులదే. ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపడంలో జాప్యం జరిగితే దాని ప్రభావం చివరకు సామాన్య ప్రజలపై పడుతుంది. విధులు, సేవలు, బాధ్యతల మధ్య సమన్వయం సాధించడంలో వైద్యశాఖ యంత్రాంగం విఫలమైందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### గూగుల్‌లో తప్పు నంబర్లు.. ప్రభుత్వ వెబ్‌సైట్లలోనూ గందరగోళమేనా.?

వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించే ప్రజలకు గూగుల్లో సరైన వివరాలు, ఫోన్ నంబర్లు అందుబాటులో లేకపోవడం మరో సమస్యగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐటీ రంగంలో దూసుకుపోతున్నాము అని చెప్పే ప్రభుత్వం ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కనీస వివరాలు అధికారుల ఫోన్ నెంబర్లను గూగుల్లో ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. గూగుల్‌లో కనిపించే కొన్ని సంప్రదింపు వివరాలు, ప్రభుత్వ వెబ్‌సైట్లలో ప్రచురించిన అధికారుల ఫోన్ నంబర్లు తప్పుగా ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. కొన్ని నెంబర్లు అధికారులు అసలు ఫోనే ఎత్తరని మరి అలాంటప్పుడు ప్రభుత్వ అధికారుల ఫోన్ నెంబర్లు ఎందుకు వెబ్సైట్లో పెడుతున్నారు కమిషనర్లకే తెలియాలి. ఫలితంగా ఫిర్యాదు చేయాలన్నా, వ్యాక్సిన్ల












## ప్రచారంలో స్పీడ్ పెంచిన మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి.




కూటమి అభ్యర్థుల విజయం కోసం 66,62 డివిజన్లలో రోడ్ షోలు రోడ్ షోలో పెద్దసంఖ్యలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు,మహిళలు.కార్పొరేటర్లుగా కపిర రేవతి,పొట్లూరి రామకృష్ణ లను,మేయర్ గా రూప్ కుమార్ ని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరిన రమాదేవి.మంగళ హారతులతో స్వాగతించిన స్థానిక మహిళలు పొంగూరు రమాదేవి పాయింట్స్ నెల్లూరుని మోడల్ సిటీ గా మార్చేందుకు నారాయణ సార్ కృషి చేస్తున్నారు.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నగరాభివృద్ధి చేస్తున్నారు.పేదరికం నిర్మూలనకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.అత్యధిక మెజారిటీ ఇచ్చిన సిటీ వాసుల రుణం తీర్చుకునేందుకు విజన్ తో అడుగులు వేస్తున్నారు.నగరంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా మా కుటుంబం అండగా ఉంటుంది.నగర పాలక సమస్త ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారు. ప్రచారంలో మాకు లభిస్తున్న విశేష స్పందనే అందుకు నిదర్శనం.

## సైకిల్ దెబ్బకు ఫ్యాన్ కనుమరుగు,,



బుచ్చిరెడ్డి పాలెంలో జరుగుతున్నటువంటి మునిసిపాలిటీ ఎన్నికలలో ఈరోజు మధ్యాహ్నం 4వ వార్డు కోదండరాంపురంలో చీణూా కుటమి చైర్ పర్సన్ అభ్యర్థి శ్రీమతి దొడ్ల విజయలక్ష్మి గారు, 4వ వార్డు కౌన్సిల్ అభ్యర్థి రామిశెట్టి కేతన్ కుమార్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించి లితెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ బలపరిచిన 4వ కౌన్సిల్ భారతీయ జనతాపార్టీ చీణూా అభ్యర్థి రామిశెట్టి కేతన్ కుమార్ గారి కమలం గుర్తుపై మరియు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ చైర్ పర్సన్ చీణూా అభ్యర్థి శ్రీమతి దొడ్ల విజయలక్ష్మి గారి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 4వ వార్డులోని కోదండరాంపురం, అంబేద్కర్ నగర్ ఏరియాలో ఎన్నికల ప్రచారం చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అర్బన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు గారు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగులూరు వెంకట శేషయ్య గారు, అల్లూరు కాలువ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ బత్తల హరికృష్ణ గారు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు గారు, బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీమతి ఆలూరు నాగవేణిగారు, అర్బన్ యువమోర్చా అధ్యక్షులు తానా మణికంఠ గారు, చీణూా కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దొడ్ల విజయలక్ష్మి చైర్ పర్సన్ ఖాయం అంటున్న ప్రజలు,,

**ఇప్పటికే కొన్ని వార్డులు ఏకగ్రీవమైన కౌన్సిలర్లు,,**
**కూటమి జోరుకి బోల్తాపడనున్న ప్రత్యర్థులు**
**కళ్ల ముందే బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధి..**

బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు



అన్నారు. నియోజకవర్గంలో గతంలో గుంతల రోడ్లు తప్ప ఏమీ లేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వార్డుల్లో రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మించడంతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. వవ్వేరు కో-ఆపరేటివ్ బ్యాంకును అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేసిన దొడ్ల విజయలక్ష్మి గారిని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గెలిపిస్తే.. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించి మున్సిపాలిటీలో అభివృద్ధిని కొనసాగించాలని కోరారు.

## దుర్గామాత నవరాత్రి వేడుక



పార్సిగుట్టా,సంజీవపురం, చెందిన జై భారత్ సేవా సమాజ్, ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి వేడుకలో భాగంగా,ఆర్గనైజర్ శైలేందర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా అమ్మ వారి మండపమున బతుకమ్మ కోలాటం మరియు అన్నదానం ఘనంగా నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఆయన అన్నారు
ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రియ రమేష్, కుమార్, బిచ్చు, రామ్ కిషన్, బాబా, సంజయ్, రాఘవ్, రాజు, సాయి, శ్రీశైలం, వినోద్, హరీష్, నరేందర్‌లి మరియు టీమ్

## నామినేషన్ దాఖలు చేసిన మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు




స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సమక్షంలో, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో, నా కుమారుడు పోలంరెడ్డి దినేష్ రెడ్డి గారితో కలిసి ఈరోజు నెల్లూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇందుకూరుపేట మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రజాసేవ పట్ల మా నిబద్ధతను చాటుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలనే సంకల్పంతో నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది.

## హుస్నాబాద్‌లో 'స్టీల్ బ్యాంక్' ఏర్పాటు చొరవను అభినందించిన కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించేందుకు హుస్నాబాద్‌లో చేపట్టిన కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్ర మంత్రి లేఖ

హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో జరిగే శుభకార్యాలు, ఇతర సామూహిక కార్యక్రమాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించేందుకు 'స్టీల్ బ్యాంక్' ఏర్పాటు చేయాలనే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ప్రస్తావించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ లేఖ రాశారు. గ్రామాల్లో జరిగే శుభకార్యాలు, ఇతర వేడుకల్లో వినియోగించుకునేందుకు స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల పూర్తి సెట్లతో 'స్టీల్ బ్యాంక్' ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్లాస్టిక్ వినియోగాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను క్షేత్రస్థాయిలో తగ్గించేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి వివరించారు. అధిక కాలుష్యానికి కారణమయ్యే, తక్కువ ఉపయోగం కలిగిన గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం, ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌పై ఉత్పత్తిదారుల విస్తరించిన బాధ్యత (ఈపీఆర్ ) అమలు, వస్తువులను తిరిగి వినియోగించడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం వంటి చర్యలు ఇందులో భాగమని తెలిపారు. ప్లాస్టిక్‌కు పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తయారు చేసిన 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాల తయారీదారులు, విక్రేతల సంకలనం' (జశీఎజూవఅఎఱబఎ శీట మీఱఅబటుఖ్బతీవతీం/రావశ్రీశ్రీవతీం శీట జుఎశీ-ఖశ్రీవతీఅ్ఱఅజవం)ను 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంకలనం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు సమన్వయంతో కృషి చేస్తే ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల కలిగే కాలుష్యాన్ని సమర్థవంతంగా, స్థిరమైన పద్ధతుల్లో నియంత్రించవచ్చని కేంద్ర మంత్రి తన లేఖలో అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు 'స్టీల్ బ్యాంక్' ఒక ఉపయోగకరమైన ఆలోచనగా నిలుస్తుంది. శుభకార్యాల్లో స్టీల్ పాత్రలను తిరిగి వినియోగించడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలనే లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన ఈ చొరవ పర్యావరణహిత జీవన విధానాల ప్రోత్సాహానికి దోహదపడనుంది.

## ప్రాధాన్యతా అంశాలను నవంబర్ 15 లోగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

అక్టోబర్ 23 : రాష్ట్రంలో నియంత్రణల సరళీకరణ అమలులో తెలంగాణ సాధించిన ప్రగతిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి సుకృతి లిఖితో కలిసి శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మొదటి దశలో నిర్దేశించిన మొత్తం 23 ప్రాధాన్యతా అంశాలను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందని, తద్వారా 100 శాతం లక్ష్యాన్ని సాధించిందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర జన విశ్వాస్ బిల్లును చట్టంగా రూపొందించడంతో మొదటి దశలో మిగిలి ఉన్న సంస్కరణ కూడా పూర్తయిందని వివరించారు. డీరెగ్యులేషన్ అండ్ కంప్లయెన్స్ రిడక్షన్ కార్యక్రమం రెండో దశలో మొత్తం 28 ప్రాధాన్యతా అంశాలు ఉన్నాయని, వీటిలో 23 తప్పనిసరి సంస్కరణలు, ఐదు ఐచ్ఛిక సంస్కరణలు ఉన్నాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇప్పటివరకు రెండో దశలో గుర్తించిన 28 అంశాల్లో 12 అంశాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని వెల్లడించారు. మిగిలిన ప్రాధాన్యతా అంశాలను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

తెలంగాణ సాధించిన ప్రగతిని అభినందించిన కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి సుకృతి లిఖి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. నియంత్రణ నిబంధనలను క్రమబద్ధీకరించడం, వ్యాపార సంస్థలు, పౌరులపై అనుసరణ భారాన్ని తగ్గించడం ఈ డీరెగ్యులేషన్ అండ్ కంప్లయెన్స్ రిడక్షన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమం అమలులో తెలంగాణ సాధించిన ప్రగతిని ఆమె అభినందించారు. ఈ సమావేశంలో అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్టీఫెన్ రవీంద్ర, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో యువ నాయకుడు మహమ్మద్ అజర్‌కు కేటీఆర్ ప్రశంసలు..

### అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో కేటీఆర్‌కు అజర్ పరిచయం

తెలంగాణ భవన్‌లో అంబర్‌పేట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే




కాలేరు వెంకటేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ అజర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పరిచయం చేశారు. పార్టీ కోసం అజర్ చురుకుగా పనిచేస్తున్నారని, ఇప్పటివరకు 200 మందికి పైగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో కీలకంగా కృషి చేశారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వివరించారు. అజర్ చేసిన కృషిని తెలుసుకున్న కేటీఆర్ "గుడ్ అజర్.. కీప్ ఇట్ అప్!" అంటూ అభినందించి, ఆయన సేవలను ప్రశంసించారు. కేటీఆర్ నుంచి ప్రశంసలు అందుకోవడంతో మహమ్మద్ అజర్ ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ మరింత ఉత్సాహంతో, అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనను కేటీఆర్‌కు పరిచయం చేసి, ఈ ప్రత్యేక అవకాశాన్ని కల్పించిన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు మహమ్మద్ అజర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతిభకు పట్టం.. జూనియర్ సివిల్ జడ్జిగా అగిరు లక్ష్మీ ప్రసాద్ ఎంపిక

### ఘనంగా సత్కరించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

నిరంతర కృషి, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని లక్ష్మీ



ప్రసాద్ నిరూపించారు, న్యాయవాదిగా సేవలందిస్తూనే, కఠిన శ్రమతో లక్ష్యాన్ని సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు అగిరు లక్ష్మీ ప్రసాద్. ఈ అరుదైన విజయం సాధించిన లక్ష్మీ ప్రసాద్‌ను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### ప్రతిభకు, కృషికి దక్కిన తగిన ప్రతిఫలం: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. లక్ష్మీ ప్రసాద్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం కేవలం ఆయన వ్యక్తిగత విజయం కాదని, షాద్‌నగర్ ప్రాంతానికే గర్వకారణమని కొనియాడారు. న్యాయవాది వృత్తిలో కొనసాగుతూనే అంకితభావంతో చదివి ఈ స్థాయికి చేరుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనమన్నారు. న్యాయవ్యవస్థలో ఎంతో బాధ్యతాయుతమైన ఈ పదవిలో ఆయన ప్రజలకు పూర్తి నిష్పక్షపాతంగా, సత్వర న్యాయం అందిస్తారన్న ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సత్కార కార్యక్రమంలో షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీరంగూర జగన్మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, నందకిషోర్,షాద్ నగర్ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాస్ గుప్తా,మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,నాయకులు దండు రాము,హర్ష వర్ధన్ రెడ్డి,అన్వారీ రాజు,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలు బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు నామాల గుండు డివిజన్‌లో అంబరాన్నంటాయి. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నవీన్ చారి, ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా



నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, ఆటపాటలు, కోలాటాలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా నవీన్ చారి మాట్లాడుతూ

తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రతి ఆడపడుచుకు ఎంతో ఇష్టమైన పండుగని, మహిళల ఆత్మీయతకు, తెలంగాణ సంస్కృతికి ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని, పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి, పోతారం శీను, నాగార్జున, రవికాంత్, విజయ్, సుగుణ, విజయలక్ష్మి, రేవతి, శ్రీకాంత్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## నాడు అవినీతి, అక్రమాలు.. నేడు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

**- బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ 2, 3 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు**

**- "చెప్పాం.. చేస్తున్నాం" నినాదంతో రెండున్నరేళ్లలో కూటమి విజయాలపై ప్రచారం**

**- చైర్‌పర్సన్ అభ్యర్థి విజయలక్ష్మితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి**

అవినీతి, సమస్యలతో సతమతం అవుతున్న బుచ్చిరెడ్డిపాళెం ప్రజలకు కూటమి ప్రభుత్వం



ఊరట కలిగించిందని కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి గారు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అక్రమాలు, అవినీతి తప్ప.. ప్రజల కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే గతంలో ఎన్నడూ లేనంతంగా అభివృద్ధిని ప్రజలకు అందించిందని తెలిపారు.

బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ పరిధిలోని 2, 3 వార్డుల్లో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు శుక్రవారం పర్యటించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి 'చెప్పాం.. చేస్తున్నాం' ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం గడిచిన రెండున్నరేళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మితో పాటు 2, 3 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు జూగుంట ప్రమీలమ్మ, బెలూం పద్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

### సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్.. అన్ని వర్గాలు ఆనందం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. రెండున్నరేళ్లలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా భరోసా కల్పించామన్నారు. డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో రైతుల సంక్షేమం కోసం రాజముద్రతో పట్టదారు పాసుపుస్తకాలు అందించడంతో పాటు పంటలు సాగుకు అవసరమైన విద్యుత్తు, సాగునీరు, ఎరువులు అందించామని గుర్తుచేశారు. చెప్పిన వాటితో పాటు చెప్పని సంక్షేమ పథకాలను సైతం ప్రభుత్వం అమలు చేసిందని.. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు.

### కళ్ల ముందే బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధి..

బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. నియోజకవర్గంలో గతంలో గుంతల రోడ్లు తప్ప ఏమీ లేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వార్డుల్లో రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మించడంతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. వవ్వేరు కో-ఆపరేటివ్ బ్యాంకును అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేసిన దొడ్ల విజయలక్ష్మి గారిని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గెలిపిస్తే.. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించి మున్సిపాలిటీలో అభివృద్ధిని కొనసాగించాలని కోరారు.

### మహిళలతో ఎమ్మెల్యే గారు మాటామంతీ..

"చెప్పాం.. చేస్తున్నాం" ఇంటింటి ప్రచారంలో భాగంగా రెండో వార్డు పెద్దూరు అరుంధతీవాడలో మహిళలతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంక్షేమంతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో పాటు బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధిని వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకొని.. వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి ఒక ఇంటి కల

మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటికి ఈరోజు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు గ్రామంలో చిక్కుడు మహేశ్వరి





ఆంజనేయులు సునుగురు అనిత నర్సింలు చందా అనసూయ యాదగిరి సునుగురి రాదా నర్సింలు కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్ గ్రామ కార్యదర్శి సునంద రాజ్ వార్డు సభ్యులు చౌడమ్మ మహేష్ మరియు వివిధ పార్టీ నాయకులు ఆర్టిఐ జిల్లా కార్యదర్శి చిక్కుడు మహేష్ సులువురు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు








## ఆ యాస సహజం కదా!

చిత్రపరిశ్రమకు వచ్చిన నాటి నుంచి తనను ఏదో ఒక విషయంలో ట్రోల్ చేస్తూనే ఉన్నారని అన్నారు కథానాయిక రష్మిక. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన హిందీ యాసపై ఎప్పట్నుంచో వస్తున్న విమర్శలకు స్పందించారు. తాను దక్షిణాది ప్రాంతానికి చెందిన వ్యక్తి అయినప్పుడు.. తన మాటతీరు దక్షిణాదిలా ఉండకూడదని ఆశించడంలో అర్థం లేదన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "దక్షిణాది యాసను ఎందుకు సమస్యగా పరిగణిస్తారో నాకు అర్థం కావట్లేదు. దాంతో నాకు ఎలాంటి సమస్య లేదు. ఎందుకంటే నేను దక్షిణ భారతదేశానికి చెందిన అమ్మాయిని. కాబట్టి నాకు ఆ యాస సహజంగా వచ్చింది. అది మరోలా ఉండాలని ఆశించడం సమంజసం కాదు.నేను ఇండస్ట్రీలోకి వచ్చినప్పట్నుంచి విమర్శలకు గురవుతూనే ఉన్నాను. నా నటన, భాష, యాస.. ఇలా దేన్నీ వదలడం లేదు. కానీ వీటి కారణంగా నా అవకాశాలకు అడ్డుకట్ట వేసుకోవాలనుకోలేదు. ఒక్క భాషకే పరిమితం కావాలనుకోలేదు. అన్ని భాషలు మాట్లాడాలనుకున్నాను. నా పాత్రకు వేరొకరితో డబ్బింగ్ చెప్పించాలనుకుంటే బాధపడనని నేను నటించే ప్రతి సినిమా దర్శకులకు చెబుతాను. కానీ నా దర్శకులెవరూ అలా కోరుకోలేదు. నన్నే డబ్బింగ్ చెప్పుకోమనేవారు. అది నాకు గర్వ కారణం" అని అన్నారు.



## ఓటీటీలో జీవీ ప్రకాశ్, కయాదు హారర్ థ్రిల్లర్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

మ్యూజిక్ డైరెక్టర్‌గా వరుస సినిమాలతో అలరిస్తున్న జీవీ ప్రకాశ్, కయాదు లోహర్ జంటగా నటించిన హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్' . మారియప్పన్ చిన్నా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులకు వినోదాన్ని పంచింది. ఇప్పుడు ఓటీటీలోనూ అలరించడానికి సిద్ధమైంది. సోనీలివ్ వేదికగా అక్టోబరు 30వ తేదీ నుంచి తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లోనూ స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది.

### ఇంతకీ కథేంటంటే..

మహి (జీవీ ప్రకాశ్‌కుమార్) హైదరాబాద్‌లోని తన మామయ్య ప్రింటింగ్ ప్రెస్‌లో డిజైనర్‌గా పనిచేస్తుంటాడు. అద్దె ఇంటి యజమాని పెట్టే పోరు భరించలేక వేరే ఇంటి కోసం వెతుకుతూ ఉంటాడు. తన జీతానికి తగిన ఇల్లు కోసం తిరుగుతూ విసిగి వేశారిపోతాడు. సరిగ్గా అప్పుడే, సింధు (కయాదు లోహర్) అనే అమ్మాయి ఫోన్ చేసి షేరింగ్ ఫ్లాట్ గురించి చెప్పడంతో ఆమె ఫ్లాట్‌కు వెళ్తాడు. తొలి చూపులోనే సింధుని చూసి ప్రేమలో పడతాడు. సింధు కూడా కలివిడిగా ఉంటూ మహితో ఇట్టే కలిసిపోతుంది. అతను ఏం అడిగితే అది క్షణాల్లో కొని పెడుతుంటుంది. అదే ఫ్లాట్‌లో ఉంటున్న సింధు తాతయ్య ఆకాశ్ (టీమ్ కార్తిక్) ద్వారా ఆమె గురించి ఓ రహస్యం తెలుస్తుంది. ఆ విషయం తెలిశాక మహి భయంతో వణికిపోతాడు. ఆ ఫ్లాట్ నుంచి, అపార్ట్‌మెంట్ నుంచి పారిపోదామనుకుంటాడు. అయితే, తిరిగి అక్కడికే వస్తాడు. ఇంతకీ సింధు గురించి మహికి తెలిసిన నిజం ఏంటి? వెయ్యేళ్ల కిందట ఆటవిక జాతిలో పుట్టిన మృగానికీ సింధుకూ ఉన్న సంబంధం ఏంటి? మహి ఆ అపార్ట్‌మెంట్ నుంచి

## ప్రభాస్ ప్రభంజనం.. బాక్సాఫీస్ దగ్గర ఆయన మాయాజాలం ఎప్పటికీ ప్రత్యేకమే



భారతీయ సినిమా ఇప్పటికే ఎంతోమంది తారల్ని... బాక్సాఫీస్ దగ్గర వాళ్లదైన సత్తానీ చూసింది, ఇకపైనా చూస్తుంది. కానీ, అందులో ప్రభాస్ అందుకున్న స్టార్ ఇమేజ్... బాక్సాఫీస్ దగ్గర ఆయన మాయాజాలం ఎప్పటికీ ప్రత్యేకమే! అంతర్జాతీయ స్థాయిలో ఇప్పుడు ప్రభాస్‌ని చూడగానే తెలుగు సినిమా గుర్తొస్తుంది. అంతే కాదు... తెలుగు సినిమా కేంద్రంగానే నటిస్తూ..గ్లోబల్ స్థాయినీ ప్రభావితం చేస్తున్నారు. పాన్ ఇండియా సినిమాలతో ప్రభంజనాన్ని సృష్టించి... ఆ మార్కెట్‌కి రాచబాట పడటంలో కీలక పాత్ర పోషించారు ప్రభాస్. ఆయన ప్రస్థానం మొదలై 24 ఏళ్లయింది. ఈ ప్రయాణంలో ఆయన సినిమాలు సాధించిన వసూళ్ల రికార్డులు ఎన్నెన్నో! 'వర్షం', 'ఛత్రపతి', 'చక్రం', 'బుజ్జిగాడు', 'బిల్లా', 'ఏక్ నిరంజన్', 'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'మిర్చి'.... ఇలా ఒకొక్క సినిమాతో నటుడిగా తనని తాను ఉన్నతంగా మలుచుకుంటూనే, బాక్సాఫీస్‌పై ఆధిపత్యం ప్రదర్శించారు. ఇక 'బాహుబలి' చిత్రాల నుంచి ఆయనది మరో కొత్త అధ్యాయం. దక్షిణాది, ఉత్తరాది అంటూ భాషల మధ్య, చిత్ర పరిశ్రమల మధ్య హద్దులు చెరిగిపోయాయి. భారతీయ సినిమా పరిశ్రమలన్నిటినీ ఏకం చేసేశాయి ప్రభాస్ సినిమాలు. బాలీవుడ్ హీరోల్ని సైతం మించిపోయేంతగా ఆయన ఉత్తరాదిలోనూ అభిమాన గణాన్ని సొంతం చేసుకొన్నారు. ప్రభాస్ సినిమా వస్తోందంటే చాలు అమెరికా నుంచి జపాన్ వరకూ ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో ఆ సందడి కనిపిస్తుంటుంది. అదీ ప్రభాస్ సృష్టించిన ప్రభంజనం అంటే!

### ఎంత ఎత్తుకు ఎదిగినా...

స్టార్‌గా ఎంత ఎత్తుకు ఎదిగినా ప్రభాస్ ఇప్పటికీ ఒదిగే ఉంటారు. తన వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పూ కనిపించదు. హాయ్ డార్లింగ్స్... అంటూ ఎప్పట్లాగే అందరినీ ఆప్యాయంగా పలకరిస్తుంటారు. ఆయనతో కలిసి పనిచేసిన నటీనటులు, సాంకేతిక బృందమైతే ప్రభాస్ మంచితనం గురించి, ఆయన ఆతిథ్యం గురించి కథలు కథలుగా చెప్పుకుంటుంటారు. ఆతిథ్యం ఇవ్వడాన్ని ఎంతో ఇష్టపడే ప్రభాస్ ఇచ్చిన విందు, ఆయన రుచి చూపించిన వంటకాల గురించి ఎవరో ఒకరు సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూనే ఉంటారు.

### మరింత వేగంతో...

ఏడాదికి రెండు సినిమాలతోనైనా ప్రేక్షకుల్ని పలకరించాలనేది తన లక్ష్యం అని చెబుతుంటారు ప్రభాస్. అందుకే ఆయన వెంట వెంటనే సినిమాలకు పచ్చజెండా ఊపుతూ, వేగంగా పనిచేయడంపై దృష్టి పెడుతున్నారు. ఆయన వచ్చే ఏడాది రెండు సినిమాలతో అలరించనున్నారు. 'ఫౌజీ', 'స్పిరిట్' చిత్రాలు వచ్చే సంవత్సరం వరుసగా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2' చిత్రీకరణ ఇప్పటికే మొదలైంది. ప్రశాంత్‌నీల్ రూపొందిస్తోన్న 'సలార్ 2' కూడా వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈరోజు ప్రభాస్ పుట్టినరోజు. ఈ సందర్భంగా 'ఫౌజీ' కథా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఓ ప్రత్యేకమైన వీడియోను విడుదల చేయనుంది చిత్రబృందం.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at sunday web serives , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com